31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

మంగళవారం,సెప్టెంబర్ 01,2026 పేజీలు : 8

## ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### టీజీఈజేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 31 :** ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే పరిష్కరించాలని టీజీఈజేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ డిమాండ్ చేశారు. జగిత్యాల టీఎన్జీఓ కార్యాలయంలో జిల్లా చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి, కందుకూరి రవిబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని నేడు ఐడిఓసి ఆవరణలో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపడతామని, సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్ కార్యక్రమానికి అన్ని శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద -మిగతా 2లో

### జగిత్యాల జిల్లాలో

## పోలీస్ యాక్ట్ అమలు

### జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 31 :** శాంతిభద్రతల పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని జగిత్యాల జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 1 నుంచి 30వ తేదీ వరకు నెల రోజుల పాటు పోలీస్ యాక్ట్--1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. పోలీస్ యాక్ట్ అమలులో ఉన్న నేపథ్యం లో పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించరాదని ఎస్పీ స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా డీజేలను వినియోగించరాదని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించేలా వ్యవహరించడం, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించడం, ఇతర చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడటం వంటివి చేయరాదని హెచ్చరించారు. జిల్లా ప్రజలు పోలీసులకు సహకరిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు తోడ్పడాలని ఎస్పీ కోరారు. ప్రజల భద్రత కోసం నిరంతరం విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. -మిగతా 2లో

### అవకాశవాదంతోనే

## ఎమ్మెల్యే సంజయ్ పార్టీ మారారు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 31:** అవకాశవాదంతోనే జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ పార్టీ మారారని, పచ్చ కాంగ్రెస్ లో కొనసాగలేకే బిఆర్ఎస్ లో చేరానని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో తాను ఎమ్మెల్యే అవకాశవాదం, ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణపై మాట్లాడానని, తాను ఇందిరాగాంధీని విమర్శించినట్లు ఎమ్మెల్యే సంజయ్ ఆరోపించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. తాను పచ్చ కాంగ్రెస్ లో కొనసాగలేక, ప్రజల పక్షాన నిలిచేందుకే బీఆర్ఎస్ లో చేరానని స్పష్టం చేశారు. తాను మాట్లాడిన ఇంటర్వ్యూ వీడియోను విలేకరులకు చూపించారు. కేసీఆర్ దయతోనే సంజయ్ రెండు సార్లు ఎమ్మెల్యే అయ్యారని, కేసీఆర్ ప్రత్యేక కోటా కింద ఇచ్చిన 4000 డబుల్ బెడ్రూం ఇళ్లను నూకపల్లిలో నిర్మించారని, ఆ కాలనీకి ఎవరి మెప్పు కోసం ఇందిరమ్మ పేరు పెట్టారో ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఒకే ఒక్క జెఎన్టియు కళాశాల మంజూరు అయితే జగిత్యాలలో తెచ్చానని, పొలాసలో వ్యవసాయ కళాశాల, న్యాక్ శిక్షణ సంస్థ, 25 ఎకరాల్లో మామిడి మార్కెట్, 2009లో 4000 ఇళ్లకు స్థల సేకరణ, హైదరాబాద్- రామగుండం రాజీవ్ రహదారి, -మిగతా 2లో




# చర్యలు ఎక్కడ?

- అధికారుల హామీలకు వారం రోజులు..!
- క్షేత్రస్థాయిలో మార్పు ఏది..?
- టెండర్‌దారు ఎవరు.. వ్యాపారం చేస్తున్నది ఎవరు..?
- తేలని ప్రశ్నలు.. బస్టాండ్‌లో యథావిధిగా వ్యాపారాలు..
- పరిశుభ్రతపై ఇంకా నిర్లక్ష్యం

***చురకలు విలేకరి, మెట్‌పల్లి, ఆగస్టు 31:*** *మెట్‌పల్లి ఆర్టీసీ బస్టాండ్‌లో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నా యంటూ వెలుగులోకి వచ్చిన 'సబ్-టెండర్ల' వ్యవహారంపై అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటామని ప్రకటించినప్పటికీ.. క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితుల్లో పెద్దగా మార్పు కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. టెండర్ ఒకరి పేరుతో ఉండి.. వ్యాపారం మరొకరు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు, అనుమతి ఒక వ్యాపారానికి తీసుకుని మరో వ్యాపారం కొనసాగుతున్నట్లు వస్తున్న ఫిర్యాదులపై అధికారులు సమగ్ర తనిఖీలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ.. ఆ చర్యలు ఎప్పుడు ప్రారంభమవుతాయన్నది ప్రశ్నార్థకంగా మారింది.*

**హామీ ఇచ్చారు.. చర్యలు ఎప్పుడు..?**

గతంలో ఈ వ్యవహారంపై వివరణ కోరినప్పుడు మెట్‌పల్లి ఆర్టీసీ డిపో మేనేజర్.. సబ్-టెండర్ల విషయం తమ దృష్టికి రాలేదని, నిబంధనలను ఉల్లంఘిస్తున్న వారికి నోటీసులు జారీ చేస్తామని స్పష్టం చేశారు. షాపుల నంబర్ల ప్రకారం అనుమతించిన వ్యాపారమే నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం కొనసాగిస్తే లైసెన్సులు రద్దు చేయడంతో పాటు అవసరమైతే షాపులను సీజ్ చేస్తామని కూడా పేర్కొన్నారు. అయితే ఈ హామీల తర్వాత ఎన్ని షాపులను తనిఖీ చేశారు.? ఎన్ని నోటీసులు ఇచ్చారు.? ఎవరిపై చర్యలు తీసుకున్నారు.? అనే వివరాలు మాత్రం ఇంకా స్పష్టంగా బయటకు రాలేదు. దీంతో అధికారుల ప్రకటనలు ఆచరణలోకి వస్తాయా లేదా అన్న చర్చ ప్రయాణికుల్లో మొదలైంది.

**టెండర్‌దారు ఎవరు..? వ్యాపారం చేస్తున్నది ఎవరు..?**

బస్టాండ్‌లోని ప్రతి షాపుకు సంబంధించిన టెండర్ వివరాలు, టెండర్‌దారు పేరు, అనుమతించిన వ్యాపారం, ప్రస్తుతం వ్యాపారం నిర్వహిస్తున్న వ్యక్తి వివరాలను అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా సబ్-లీజు లేదా ఇతరులకు షాపులు అప్పగించే వ్యవహారానికి నిబంధనల్లో అనుమతి ఉందా.? ఉంటే ఏ నిబంధనల ప్రకారం.? లేకపోతే ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు.? అనే ప్రశ్నలకు సమాధానం రావాల్సి ఉంది. ఆర్టీసీ ఆస్తులను టెండర్ పేరుతో తీసుకుని ఇతరులకు అప్పగించి అదనపు మొత్తాలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు నిజమైతే.. దానిపై పూర్తిస్థాయి విచారణ జరిపి వాస్తవాలను బయటపెట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

**ఆరు హోటళ్లు.. పాన్ షాపులపై తనిఖీలు ఎక్కడ..?**

బస్టాండ్ ప్రాంగణంలో ఒకే చోట అనేక హోటళ్లు, "పాన్"షాపులు కొనసాగుతున్న అంశంపైనా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంది. ఎన్ని షాపులకు అనుమతులు ఉన్నాయి.? ఎన్ని హోటళ్లకు అధికారిక అనుమతి ఉంది.? పాన్‌షాపులకు సంబంధించిన అనుమతులు -మిగతా 2లో





## నేడు జిల్లాలో ఎస్సీ,ఎస్టీ కమిషన్ పర్యటన



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 31** : నేడు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు జగిత్యాల జిల్లాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు కుస్రం నీలాదేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణికుంట్ల ప్రవీణ్ నేడు మధ్యాహ్నం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయానికి చేరుకున్న అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.

## మండల ప్రజావాణికి 4 దరఖాస్తులు



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఆగస్టు (31)** : ప్రజల సమస్యలను స్థానిక స్థాయిలోనే త్వరితగతిన పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం సోమవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగిన ప్రజావాణిలో ప్రజల నుంచి మొత్తం నాలుగు దరఖాస్తు లు స్వీకరించారు.వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి రెండు, ఆర్టీసీకి ఒకటి, పంచాయతీరాజ్ శాఖకు ఒక వినతి చొప్పున వచ్చాయి. స్వీకరించిన వినతులను సంబంధిత శాఖలకు పంపించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ సీహెచ్. గణేష్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వర ప్రసాద్, ఎంపీఓ రామకృష్ణ రాజు, ఎస్‌హెచ్ఓ నవీన్, ఎంఈఓ మధు, వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీడీవో రవి సుధాకర్ పదవి విరమణ మహోత్సవం

**-ఎంపీడీవో రవి సుధాకర్ సేవలు అభినందనీయం**

**-ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**చురకలు విలేఖరి వీణవంక ఆగస్టు 31** : వీణవంక మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) రవి సుధాకర్ పదవీ విరమణ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఎంపీడీవో రవి సుధాకర్‌ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగిగా రవి సుధాకర్ అందించిన సేవలు అభినందనీయమన్నారు. మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉంటూ విధులను సమర్థవంతంగా నిర్వహించారని కొనియాడారు.పదవీ విరమణ అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో సంతోషంగా, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు.ఎంపీడీవోగా పనిచేసిన కాలంలో మండల అభివృద్ధికి రవి సుధాకర్ చేసిన కృషిని పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు ప్రశంసించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వివిధ మండలాల్లో పనిచేసి ఎంతోమంది ఆత్మీయులను సంపాదించుకున్నారని కొనియాడారు.అనంతరం రవి సుధాకర్‌ను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేసి ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, రవి సుధాకర్ కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# చర్యలు ఎక్కడ..?

**మొదటి పేజీ తరువాయి...**
ఏమిటి.? అనుమతులకు విరుద్ధంగా ఎవరైనా వ్యాపారం చేస్తున్నారా అనే విషయాన్ని అధికారులు తనిఖీ చేయాల్సి ఉంది. కేవలం షాపులు కొనసాగుతున్నాయనే కారణంతో కాకుండా.. ప్రయాణికుల సౌకర్యాలు, భద్రత, పరిశుభ్రతకు ఇబ్బంది కలగకుండా వ్యాపారాలను క్రమబద్ధీకరించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**చెత్త సమస్యకు పరిష్కారం ఏది..?**

బస్టాండ్‌లోని హోటళ్లు, పాన్‌షాపులు, ఇతర వ్యాపారాల నుంచి వెలువడుతున్న వ్యర్థాల నిర్వహణపైనా ఇప్పటికీ ప్రశ్నలు కొనసాగుతున్నాయి. ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగించే ప్రాంతంలో చెత్తాచెదారం పేరుకుపోకుండా ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టాల్సి ఉంది. చెత్తను ఎవరు సేకరిస్తున్నారు.? ఎక్కడికి తరలిస్తున్నారు.? వ్యాపారులు నిబంధనలను పాటిస్తున్నారా.? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని ప్రయాణికులు కోరుతున్నారు. మూతపడిన క్యాంటీన్ ఎప్పుడు తెరుచుకుంటుంది..? ప్రయాణికులకు అందుబాటులో ఉండాల్సిన క్యాంటీన్ నిరుపయోగంగా ఉండటం మరో సమస్యగా మారింది. క్యాంటీన్‌ను త్వరలో పునరుద్ధరించి అందుబాటులోకి తీసుకువస్తామని అధికారులు గతంలో చెప్పినప్పటికీ.. ఆ ప్రక్రియ ఎప్పుడు పూర్తవుతుంది.? అనేది తెలియాల్సి ఉంది. బయట అధిక ధరలకు తినుబండారాలు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి లేకుండా బస్టాండ్‌లోనే సరసమైన ధరలకు నాణ్యమైన ఆహారం అందుబాటులో ఉండేలా క్యాంటీన్‌ను అందుబాటులోకి తీసుకురావాలని ప్రయాణికులు కోరుతున్నారు.ఉన్నతాధికారులు దృష్టి సారించాలి..మెట్ పల్లి బస్టాండ్‌లో టెండర్ నిబంధనల అమలు, సబ్-టెండర్ల ఆరోపణలు, అనుమతులకు భిన్నంగా జరుగుతున్న వ్యాపారాలు, షాపుల సంఖ్య, పారిశుధ్య పరిస్థితులపై ఆర్టీసీ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు ఇచ్చిన హామీలను అమలు చేసి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తారా.? నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటారా.? టెండర్ వ్యవహారంలో పారదర్శకత తీసుకొస్తారా.? అనేది ఇప్పుడు ఆసక్తిగా మారింది. ప్రజా రవాణా సంస్థకు ఆదాయం తెచ్చిపెట్టాల్సిన మెట్ పల్లి బస్టాండ్.. కొందరి వ్యక్తిగత వ్యాపార ప్రయోజనాలకు వేదికగా మారకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. మాటలు చాలించుకుని.. ఇక చేతల్లో చర్యలు చూపించాల్సిన సమయం ఆసన్నమైందని వారు అంటున్నారు.

# అవకాశవాదంతోనే ఎమ్మెల్యే సంజయ్ పార్టీ మారారు

**మొదటి పేజీ తరువాయి...**
పల్లె పల్లెకు రోడ్లు, సీపీడబ్ల్యూ స్కీమ్ కు 14 కోట్లు, జగన్నాథ్ పూర్-బోర్నపల్లి వంతెనకు 18 కోట్లు మంజూరు చేయించానని వివరించారు. రెండేళ్లుగా ఎమ్మెల్యే ఏం చేశారని ప్రశ్నించారు. సర్వే నంబర్ 138 లోని సుమారు వంద కోట్ల విలువైన మున్సిపల్ పెట్రోల్ బంక్ స్థలానికి టైటిల్ లేదని కోర్టు చెప్పిందని, అక్కడ 4 గుంటల్లోనే బంక్ ఉందని, మిగిలిన చోట అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఆరోపించారు. కలెక్టర్ న్యాయ సలహా తీసుకుంటామని చెప్పి 10 నెలలైనా చర్యలు లేవని, టెండర్ లేకుండా ఐఓసీకి లీజ్ ఇచ్చారని, పాత బస్టాండ్ లో పెట్రోల్ బంక్ కోసం 2023లో టెండర్లు పిలిచినా అమలు చేయలేదన్నారు. పక్కనే జర్నలిస్ట్ భవనం 30 ఫీట్లకు 75 వేలు అద్దె వస్తుంటే, రెండింతల భూమిని 72 వేలకే ఇవ్వడం వెనుక ఎవరి హస్తం ఉందని ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్తులు కాపాడటం ఎమ్మెల్యే బాధ్యత కాదా అని నిలదీశారు. ఈ అంశంపై బీఆర్ఎస్ తరపున న్యాయ పోరాటం చేస్తున్నామని, ప్రజావాణిలో ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ శివకేసరి బాబు, రాజేందర్, మాజీ కౌన్సిలర్లు దుర్గయ్య, అశోక్, సర్పంచులు సతీష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

### జగిత్యాల జిల్లాలో

# పోలీస్ యాక్ట్ అమలు

**మొదటి పేజీ తరువాయి.....** ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాన డిమాండ్లుగా సీపీఎస్ రద్దు చేసి ఒపీఎస్ పునరుద్ధరణ, పిఆర్సి అమలు, 6 పెండింగ్ డిఏ ల విడుదల, పెండింగ్ బిల్లుల చెల్లింపు, హెల్త్ కార్డుల అమలు తదితర సమస్యల పరిష్కారం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టిఎన్జిఓ జిల్లా కార్యదర్శి ఊకంటి అమరేందర్ రెడ్డి, కో చైర్మన్లు ఎండి వకీల్, పిఆర్టీయు అమరనాథ్ రెడ్డి, ఎస్టియు హరికిరణ్, పెన్షనర్ల సంఘం అశోక్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

### గోదావరిఖని డిపోలో

## ఆర్టీసీ ఉద్యోగులకు ఘన వీడ్కోలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 31** : పెద్దపల్లి జిల్లా గోదావరిఖని టీజీ ఆర్టీసీ డిపోలో సుదీర్ఘకాలం సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు ఆదివారం ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించారు. డిపోలో బస్సు డ్రైవర్ గా పనిచేసిన మోర లక్ష్మీనారాయణ, డిస్పాచ్ సెక్షన్ లో హెల్పర్ గా పనిచేసిన కుంట రవీందర్ తో పాటు మొత్తం ఐదుగురు ఉద్యోగులు ఈరోజు పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా డిపో యాజమాన్యం, తోటి ఉద్యోగులు సంయుక్తంగా సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం (టీపీయూయస్ ) పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్య, ఉపాధ్యక్షులు బండి శ్రీనివాస్, తాటికొండ శంకర్, తాటికొండ వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి అనుమాండ్ల రాజశేఖర్, తదితరులు హాజరయ్యారు.

### వెయ్యి రోజుల కాంగ్రెస్ అసమర్థ పాలనపై

# బీఆర్ఎస్ సమరభేరి



**సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు హుజూరాబాద్ నియోజకవర్గంలో వారం రోజుల నిరసన కార్యక్రమాలు**

**-హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**చురకలు ప్రతినిధి హుజూరాబాద్ ఆగస్టు 31** : తెలంగాణ ప్రజలకు ఎన్ని కల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెం టీలు, 420 హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత పాలన కొనసాగిస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు, అమలు కాని హామీలు, ప్రజలపై మోపిన భారాలను ప్రతి ఇంటికి చేర్చేందుకు సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు హుజూరాబాద్ నియోజకవర్గవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో "సమరభేరి" కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు.100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, వెయ్యి రోజులు పూర్తవుతున్నా ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, రైతు, మహిళ, యువత, విద్యార్థి, కార్మికుడు, ఉద్యోగి... ఇలా ప్రతి వర్గాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని, ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు, కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టేందుకు బీఆర్ఎస్ సమరభేరి కార్యక్రమాలను చేపడుతోందని స్పష్టం చేశారు.

## క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సాయం



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 31 :** జగిత్యాల పట్టణానికి చెందిన విశ్రాంత ఉద్యోగి శ్రీనివాస్ సేకరించిన రూ.40 వేల ఆర్థిక సాయాన్ని సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ చేతుల మీదుగా క్యాన్సర్ బాధితుడికి అందజేశారు.నూకపల్లికి చెందిన రాజ్ కుమార్ నోటి క్యాన్సర్ తో బాధపడుతూ పేట్ స్కాన్ పరీక్షలకు ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న శ్రీనివాస్ దాతల సహకారంతో రూ. 40 వేలు సమకూర్చారని ఎమ్మెల్యే తెలిపారు. ఆపదలో ఆదుకున్న శ్రీనివాస్, దాతలను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుట్కా, తంబాకు వంటి అలవాట్ల వల్లే నోటి క్యాన్సర్లు పెరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు.

## ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులకు సన్మానం




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 31 :** పోలీసు శాఖలో దీర్ఘకాలం విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన అధికారులను సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా అదనపు ఎస్పీ చేతన్ నితిన్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు ఎసపు మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం సమాజ సేవ అని,విరమణ పొందిన అధికారుల సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. అనుభవాన్ని సమాజానికి ఉపయోగించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఐ జమీల్ అహ్మద్, ఏఎస్ఐలు సిహెచ్. శ్రీనివాస్, ఆర్.కృష్ణకుమార్, హెడ్ కానిస్టేబుళ్లు ఏ. శ్రీనివాస్, పి.రాజయ్యలను శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. అనంతరం పోలీసు బ్యాండ్ తో వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కిరణ్ కుమార్, సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 12 అర్జీలు...



**చురకలు విలేకరి ఎండపల్లి ఆగస్టు 31 :** మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎంపీడీవో డి. కృపాకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి మొత్తం 12 అర్జీలను స్వీకరించారు. అర్జీలను పరిశీలించి,సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమానికి తహశీల్దార్ ఎ.అనిల్‌కుమార్,మండల వ్యవసాయ అధికారి కే.మహేష్,వెటర్నరీ అసిస్టెంట్‌సర్జన్ డాక్టర్ మనోజ్‌కుమార్, ఎంఈఓ అసిస్టెంట్ కిషోర్‌కుమార్, వైద్య సిబ్బంది రమ్యవల్లి, సీడీపీవో ఎం. ఆండాలు, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సీహెచ్. మధుకర్, హౌసింగ్ ఏఈ ఎస్. గౌతమి, ఇరిగేషన్ ఏఈ వి.సప్న,ఫారెస్ట్ బీట్ అధికారి ఇ.నరేష్,విద్యుత్ శాఖ లైన్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్.ప్రభాకర్‌తో పాటు ఇతర అధికారులు,సిబ్బంది హాజరయ్యారు .ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో డి. కృపాకర్ సూచించారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### -జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్. లత

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 31 :** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత అదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత,బి.రాజగౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి కె. వై. ప్రసాద్ లతో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.ఈ సందర్భం గా జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి




ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి 53 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజాభవన్ హైదరాబాద్ ముఖ్యమంత్రి ప్రజావాణి, జగిత్యాల జిల్లా ప్రజావాణికి సంబంధించి ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు వచ్చే ప్రజావాణి వరకు పరిష్కరించాలని లేని యెడల దరఖాస్తుదారులకు తగిన సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం నేత్రదానం- శ్రేష్ఠ దానం కార్యక్రమంలో భాగంగా 41వ నేత్రదాన పక్షోత్సవాలు ఆగష్టు 25 నుండి సెప్టెంబర్ 25వరకు నిర్వహించ బడుతుందని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం, జిల్లా పరిపాలన యంత్రాంగం తరపున నేత్రదానాన్ని ఒక సామాజిక ఉద్యమం గా మార్చాలని, మరణానంతరం మన నేత్రాలను దానం చేయడం ద్వారా చూపులేని ఇద్దరు వ్యక్తులు జీవితంలో వెలుగును నింపవచ్చని ఇది మనిషి చేయగల అత్యంత గొప్పదనం ఒకటి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ వార్షిక తనిఖీ

### -రికార్డులు, కేసుల దర్యాప్తుపై సమగ్ర పరిశీలన

**చురకలు ప్రతినిధి, కోరుట్ల,ఆగష్టు 31 :** కోరుట్ల డీఎస్పీ రాములు సోమవారం కోరుట్ల పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీలో భాగంగా సందర్శించి సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందితో మాట్లాడి వారి విధుల నిర్వహణ, కేసుల దర్యాప్తు పురోగతి,శాంతిభద్రతల పరిరక్షణ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.వార్షిక తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్‌లోని కేసుల ఫైల్స్,వివిధ రకాల రిజిస్టర్లు, రికార్డులు, ఇతర ముఖ్యమైన దస్తావేజులను డీఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు.పెండింగ్ కేసుల వివరాలు, దర్యాప్తు పురోగతి, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను సమీక్షించి సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు.అలాగే పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఆయన స్టేషన్‌లో పరిశుభ్రతను పాటించడంతో




పాటు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలకు అందుతున్న పోలీసు సేవల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ రాములు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు సిబ్బంది అంకితభావం క్రమశిక్షణ అప్రమత్తతతో విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజల సమస్యలను సానుకూలంగా స్వీకరించి చట్టపరంగా సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని డీఎస్పీ సూచించారు.ఈ వార్షిక తనిఖీలో కోరుట్ల సీఐ కే. లక్ష్మీనారా



యణ,ఎస్ఐ జి. శ్యామ్‌రాజ్‌తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.




# గడి బురుజుల భూమికి కేటాయించిన విఎల్‌టి నంబర్ రద్దు చేయాలి

### -ప్రజావాణిలో బిఆర్ఎస్ కౌన్సిలర్ల డిమాండ్

**చురకలు ప్రతినిధి, కోరుట్ల,ఆగష్టు 31 :** కోరుట్ల పట్టణానికి తలమానికం గా ఉన్న గడి బురుజుల భూమికి కేటాయించిన వి ఎల్ టి నంబర్‌ను వెంటనే రద్దు చేయాలని సోమవారం బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్లు ప్రజావాణి లో అధికారులను కోరారు.ఈ సందర్భం గా కౌన్సిలర్లు మాట్లాడుతూ గడి బురుజుల భూమిని కొంతమంది అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా విఎల్‌టి నంబర్ వేయించుకుని



ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తు న్నారని ఆరోపించారు.ఎలాంటి నిర్మా ణాలు లేకపోయినప్పటికీ నిబంధ నలకు విరుద్ధంగా మున్సిపల్ అధికారులు విఎల్‌టి నంబర్ కేటాయించారని అన్నారు.ఈ నంబర్ ఆధారంగా రిజిస్ట్రేషన్ చేసుకుని భూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. గడి బురుజుల భూమిని కాపాడేందుకు ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో అన్ని కులాల యువజన సంఘాల నేతృత్వంలో ప్రజా ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఇకనైనా అధికారులు స్పందించి వి ఎల్ టి నంబర్‌ను రద్దు చేసి, సదరు భూమిని కబ్జాదారుల నుంచి కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పొట్ట సురేందర్, మోసిన్, కొక్కెర మహేష్, జాల వినోద్, మిట్టపెల్లి రాజశేఖర్, మ్యాకల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రక్షాబంధన్ వేడుకలు



**చురకలు విలేకరి, ధర్మపురి,ఆగస్టు 31 :** ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జ్ వై. జానకి సోమవారం న్యాయవాదుల కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ధర్మపురి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామడుగు రాజేష్, ఏజిపి ఇమ్మడి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు మామిడాల శ్రీకాంత్, సీనియర్ న్యాయవాదులు గడ్డం సత్యనారాయణ రెడ్డి, రౌతు రాజేష్, అప్పల నిరంజన్, గూడ జితేందర్ రెడ్డి, కస్తూరి శరత్, కలమడుగు కీర్తి, హరిప్రసాద్, మనోహర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ ఆలయ నిర్మాణానికి భూమిపూజ



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 31 :** శ్రీకృష్ణ దేవాలయం, గోశాల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం సంతోషకరమైన విషయమని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు.మండలంలోని సత్తక్కపల్లి గ్రామంలో శ్రీకృష్ణ దేవాలయం,గోశాల నిర్మాణ భూమిపూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ హాజరై భూమిపూజ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ మాట్లాడుతూ దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా ప్రజల్లో భక్తి, ఆధ్యాత్మిక చింతన,సనాతన ధర్మంపై అవగాహన పెంపొందించే వేదికలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. అదే విధంగా గోశాలల ద్వారా గోవులసంరక్షణకు అవకాశం కల్పించడం అభినందనీయ మన్నారు.గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు,ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, భక్తులు,పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పక్షవాత బాధితుడికి రూ.1.27 విరాళాలు



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 31 :** కొన్ని నెలల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ కు గురై కాలు,చేయితో పాటు నోటి మాట పడిపోయిన ఓ నిరుపేద బాధితుడికి వైద్య ఖర్చుల కోసం ఫేస్ బుక్ మిత్రులు రూ.1.27 లక్షలు సాయం అందించారు. మంచిర్యాల జిల్లా, లక్షెట్టిపేట లో నివాసం ఉంటున్న చిలుకూరు సత్తయ్య కొన్ని సంవత్సరాల నుండి టైలరింగ్ పని చేస్తూ, భార్య ,ఇద్దరు కుమారులతో కలిసి అద్దె ఇంట్లో నివాసం ఉన్నాడు. 10 నెలల క్రితం పక్షవాతం సోకడంతో మంచానికే పరిమితమయ్యాడు. భార్య మంజుల బీడీలు చేస్తుండగా, వాటితో వచ్చే డబ్బులు ఇంటి అద్దెకు సరిపోవడం లేదు.అలాగే ఇద్దరు కుమారులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారు.సత్తయ్య వైద్య ఖర్చుల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతుండగా, వీరి సమస్యను ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ మిత్రుల ద్వారా తెలుసుకొని ఆగస్టు 3 న ఫేస్ బుక్ లో పోస్ట్ చేసి సాయం కోరాడు. దాతలు సత్తయ్య భార్య మంజుల బ్యాంక్ ఖాతాకు 1.27 లక్షలు పంపించారు. వాటిని యూనియన్ బ్యాంక్ మేనేజర్ చేతులమీదుగా రెనుగుంట రమేష్ అందజేశారు.

# అనిశ్చితి తీరాన అభయహస్తం

**-డెబ్బై వసంతాల ఎల్.ఐ.సి. విజయప్రస్థానం**

**-ఏడు పదుల ప్రజా విశ్వాసం: డిజిటల్ యుగంలో బీమా దిగ్గజం**

సెప్టెంబరు 1 భారతీయ జీవిత బీమా చరిత్రలో ఒక సువర్ణాక్షర లిఖిత దినం. జీవితపు ఒడిదుడుకుల్లో చీకట్లు ముసిరిన వేళ కోట్లాది గృహాలకు వెలుగుదివ్వెగా నిలిచి, అనిశ్చితి అనే సుడిగుండం నుంచి కుటుంబ నావను ఒడ్డుకు చేర్చే అభయహస్తంగా అవతరించిన భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్.ఐ.సి.) ఆవిర్భవించిన మహోన్నత సందర్భం ఇది. 1956 సెప్టెంబరు 1న జాతికి అంకితమైన ఈ సంస్థ, 2026 సెప్టెంబరు 1తో తన విశిష్ట ప్రస్థానంలో ఏడు దశాబ్దాల మైలురాయిని అధిగమించి 70వ పడిలోకి సగర్వంగా అడుగుపెడుతోంది. ఒక ఆర్థిక సంస్థ ఆవిర్భావ దినోత్సవం సాధారణంగా వ్యాపార విజయాల సంబరమే అయినప్పటికీ, ఎల్.ఐ.సి. విషయానికి వస్తే అది స్వతంత్ర భారతదేశ ఆర్థిక సార్వభౌమత్వానికి, సామాజిక భద్రతా పరిణామక్రమానికి సజీవ సాక్ష్యంగా నిలుస్తుంది. భగవద్గీత లోని 'యోగక్షేమం వహామ్యహమ్' (మీ యోగక్షేమాల బాధ్యత నాది) అన్న మహోన్నత సూక్తిని ధ్యేయవాక్యంగా స్వీకరించి, 'జీవితాంతం తోడుండే నమ్మకం'గా కోట్లాది భారతీయుల హృదయాల్లో చెరగని ముద్ర వేసింది. దేశంలో బీమా అనే భావనను కేవలం ఉన్నత వర్గాల విలాసంగా కాకుండా, సామాన్య ప్రజానీకానికి ప్రాథమిక ఆర్థిక హక్కుగా మలచి, పొదుపు సంస్కృతిని పల్లె పల్లెకూ విస్తరింపజేయడంలో ఈ సంస్థ పోషించిన పాత్ర అద్వితీయం, అనితరసాధ్యం.భారత గడ్డపై ఆధునిక జీవిత బీమా వ్యవస్థ ఆనవాళ్లు బ్రిటిష్ పాలనా కాలపు నాటి ప్రాచీన పునాదులపై నిర్మితమయ్యాయి. 1818లో కలకత్తాలో ఆవిర్భవించిన 'ఓరియంటల్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ'తో దేశంలో ఆధునిక బీమా కార్యకలాపాలకు నాంది పలకగా, 1870లో స్థాపింపబడిన 'బాంబే మ్యూచువల్ లైఫ్ అష్యూరెన్స్ సొసైటీ' తొలి స్వదేశీ జీవిత బీమా సంస్థగా చరిత్ర సృష్టించింది. ఆ తర్వాత స్వాతంత్ర్య సమర కాలంలో స్వదేశీ ఉద్యమ స్ఫూర్తితో అనేక దేశీయ బీమా సంస్థలు పుట్టుకొచ్చినప్పటికీ, పటిష్ఠమైన నియంత్రణ లేకపోవడంతో సంస్థాగత లోపాలు తీవ్రమయ్యాయి. 1912 నాటి




లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీస్ యాక్ట్, ప్రావిడెంట్ ఫండ్ యాక్ట్ ద్వారా తొలిసారిగా శాసనపరమైన అడుగులు పడగా, 1928 చట్టం సమాచార సేకరణను క్రమబద్ధీకరించింది; తదనంతరం 1938 నాటి సమగ్ర బీమా చట్టం ద్వారా ప్రభుత్వం రంగంపై పట్టు సాధించింది. అయినప్పటికీ, 1947లో స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత కూడా ప్రైవేటు సంస్థల చేతుల్లో బీమా రంగం కేవలం లాభాపేక్షతో, పట్టణ ప్రాంతాలకే పరిమితమై కునారిల్లింది. ఆర్థికంగా బలహీనమైన పలు ప్రైవేటు కంపెనీలు దివాళా తీసి సామాన్య బీమాదారులను నట్టేట ముంచడంతో, ప్రజల కష్టార్జితానికి రక్షణ కల్పించి, బీమా ఫలాలను దేశంలోని ప్రతి పల్లెకూ అందించాలనే లక్ష్యంతో జీవిత బీమా రంగాన్ని జాతీయీకరించాలనే చారిత్రక నిర్ణయం రూపుదిద్దుకుంది. తదనుగుణంగా 1956 జనవరి 19న కేంద్ర ప్రభుత్వం జాతీయీకరణ ఆర్డినెన్స్‌ను జారీ చేయగా, అప్పట్లో దేశంలో కార్యకలాపాలు సాగిస్తున్న 154 భారతీయ సంస్థలు, 16 విదేశీ కంపెనీలు, 75 ప్రావిడెంట్ సొసైటీలతో కలిపి మొత్తం 245 బీమా సంస్థల వ్యాపారాన్ని విలీనం చేస్తూ 1956 జూన్ 19న పార్లమెంటు 'లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ యాక్ట్'ను ఆమోదించింది. ఈ చట్టబద్ధ ప్రక్రియ ద్వారా కేవలం రూ.5 కోట్ల ప్రారంభ ప్రభుత్వ పెట్టుబడితో 1956 సెప్టెంబరు 1న భారతీయ జీవిత బీమా సంస్థ ప్రాణం పోసుకుంది. ఆవిర్భావ సమయంలో 5 జోనల్, 33 డివిజనల్, 212 శాఖా కార్యాలయాలతో, సుమారు రూ.200 కోట్ల వ్యాపారంతో మొదలైన సంస్థ ప్రస్థానం అప్రతిహతంగా సాగింది. దేశంలోని సుదూర మూలలకు నెట్‌వర్క్‌ను విస్తరిస్తూ 1969–70 నాటికి రూ.1,000 కోట్ల కొత్త వ్యాపారాన్ని, 1980ల నాటికి రూ.2,000 కోట్లను, 1985–86 నాటికి రూ.7,000 కోట్ల బీమా మొత్తాన్ని అధిగమించి ఆర్థిక దిగ్గజంగా రూపాంతరం చెందింది. 1990ల ఆర్థిక సరళీకరణల కాలంలో ఆర్.ఎన్. మల్హోత్రా కమిటీ సిఫారసుల మేరకు 1999లో ఐఆర్‌డీఏ చట్టం వచ్చి, ప్రైవేటు సంస్థలకు ద్వారాలు తెరిచినా, ఎల్.ఐ.సి. తన తిరుగులేని ప్రజావిశ్వాసంతో మార్కెట్ ఆధిపత్యాన్ని నిలబెట్టుకుంది.ప్రస్తుతం 2026 నాటికి ఎల్.ఐ.సి. దేశవ్యాప్తంగా 2,048 పూర్తిగా కంప్యూటరీకరించిన శాఖలు, 113 డివిజనల్ కార్యాలయాలు, 8 జోనల్ కేంద్రాలు, 1,381 శాటిలైట్ కార్యాలయాలతో అత్యంత విస్తృతమైన డిజిటల్, భౌతిక సేవలను అందిస్తోంది. 2026 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సర అధికారిక నివేదికల ప్రకారం సంస్థ వ్యక్తిగత కొత్త వ్యాపారంలో అనుసంధానిత బీమా వాటా 24.22 శాతంగా నమోదు కాగా, సంస్థ నికర నిలుపుదల నిష్పత్తి ఏకంగా 99.86 శాతంగా నమోదై ఆర్థిక పటిష్ఠతను చాటింది. అదేవిధంగా వార్షిక ప్రాతిపదికన నికర విలువలో 38.96 శాతం వృద్ధి సాధించింది. 2025–26 ఆర్థిక సంవత్సరంలో కేవలం వ్యక్తిగత ఏజెంట్ల ద్వారానే రికార్డు స్థాయిలో 1,81,49,640 పాలసీలను విక్రయించి, రూ.61,977.31 కోట్ల ప్రీమియంను ఒడిసిపట్టడం భారతీయ ఆర్థిక రంగంలో ఈ మానవ వనరుల నెట్‌వర్క్ ఎంతటి శక్తిమంతమైనదో నిరూపిస్తోంది. 2022లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మెగా ఐపీఓ ద్వారా పబ్లిక్ లిస్టెడ్ కంపెనీగా అవతరించి మార్కెట్లో ప్రజాస్వామిక వాటాదారుల భాగస్వామ్యాన్ని సంతరించుకున్నప్పటికీ, సంస్థ మూల లక్ష్యమైన ప్రజా సంక్షేమ దృక్పథం చెక్కుచెదరలేదు.ఎల్.ఐ.సి. సాధించిన ఘనతను కేవలం బ్యాలెన్స్ షీట్లు,లాభనష్టాల లెక్కలతో కొలవలేము. ఇంటి పెద్దను కోల్పోయి అనాథలైన కుటుంబాలకు అందే క్లెయిమ్ పరిహారం, ఆడపిల్లల వివాహాలకు, ఉన్నత చదువులకు చేదోడయ్యే మెచ్యూరిటీ సొమ్ము, వృద్ధాప్యంలో గౌరవప్రదంగా జీవించేందుకు ఇచ్చే పింఛను భరోసా---ఇవన్నీ భారతీయ సామాజిక జీవన నాణ్యతను పెంచిన వాస్తవ రూపాలు. అంతేకాకుండా పాలసీదారుల నుంచి సేకరించిన పొదుపు నిధులను జాతి నిర్మాణానికి అవసరమైన రైల్వేలు, రహదారులు, విద్యుత్, తాగునీరు, గృహనిర్మాణం వంటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో దీర్ఘకాలిక పెట్టుబడులుగా మళ్లించి దేశ ప్రగతి చక్రాలను నడపడంలో ఎల్.ఐ.సి. కీలక పాత్ర పోషించింది. "ఇల్లు వెలిగితేనే ఊరు వెలుగుతుంది" అన్న నానుడి ప్రకారం, కుటుంబాల భద్రతే దేశ స్థిరత్వానికి మూలస్తంభం అనే సత్యాన్ని ఆచరణలో చూపిన సంస్థ ఇది.మారుతున్న ఆధునిక యుగంలో నవతరం ఆలోచనలు, డిజిటల్ పెట్టుబడులు, ఫిన్‌టెక్ ఆవిష్కరణలు, మ్యూచువల్ ఫండ్లు, ప్రైవేటు సంస్థల తీవ్రమైన పోటీ వంటి పెను సవాళ్లు ఎల్.ఐ.సి. ముందున్నాయి. గత ఘనకీర్తిని మాత్రమే నమ్ముకోకుండా, కృత్రిమ మేధస్సు ఆధారిత వేగవంతమైన క్లెయిమ్ పరిష్కారాలు, సరళతరమైన పాలసీ నిబంధనలు, పారదర్శకమైన డిజిటల్ సేవలను యువతరాన్ని ఆకట్టుకునేలా మరింత విస్తరించాల్సి ఉంది. బీమా అనేది తక్షణ లాభాల వ్యాపారం కాదు; అది ముందుచూపుతో తరాల భవిష్యత్తుకు వేసే పటిష్ఠమైన ఆర్థిక పునాది. "ఆపద వచ్చిన తరువాత వెదకడం కంటే, ఆపద రాకముందే అప్రమత్తమై రక్షణ కవచం ధరించడం విజ్ఞత" అన్న సనాతన సూత్రాన్ని నేటి నవతరానికి అర్థమయ్యేలా వివరిస్తూ, కాలపరీక్షకు నిలిచిన నిబద్ధతతో, సాంకేతిక శక్తితో పునరంకితమైనప్పుడే ఎల్.ఐ.సి. రాబోయే దశాబ్దాలలోనూ భారతీయ గృహసీమల్లో ఆశాదీపికగా తన అప్రతిహత విజయయాత్రను కొనసాగించగలదు.

**-రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్**
**కాలమిస్ట్...9440595494**

# గోదాం నిర్మాణం కోసం ప్రజావాణిలో ఫిర్యాదు



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 31 :** పీఏసీఎస్ గోదాం నిర్మాణం కోసం ఐదేళ్ల క్రితం భూమిని కేటాయించిన నేటికీ గోదాం నిర్మాణం చెప్పటలేదని రైతుల సౌకర్యార్థం మెట్ పల్లి మండల కోనరావుపేట గ్రామాల్లో గోదాం నిర్మించిలాని సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా అడిషనల్ కలెక్టర్ బి. లత కు గ్రామస్తులు పలువురు ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల క్రితం గోదాం కోసం ఆరు గంటల భూమిని కేటాయించినప్పటికీ, నేటికీ గోదాం నిర్మాణ పనులు ప్రారంభం కాలేదనీ,దీనిపై ప్రజావాణిలో పలుమార్లు పిర్యాదు చేసిన నేటికీ ఫలితం లేదని ఆరోపించారు. దీంతో రైతులు ఎరువులు, యూరియా తెచ్చుకునేందుకు అదనంగా రూ.40 వరకు భారం పడుతోందని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి త్వరగా పీఏసీఎస్ గోదాం నిర్మాణం చేపట్టి రైతుల ఇబ్బందులు తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మారు జనార్ధన్ రెడ్డి, హన్మాండ్లు, చిన్నారెడ్డి, గంగారెడ్డి పాల్గొన్నారు.

# రూ.50 లక్షలతో కంపోస్టింగ్ షెడ్ నిర్మాణానికి శ్రీకారం

**-పారిశ్యుద్ధ కార్మికులను ప్రోత్సహించాలి**
**-కౌన్సిలర్లు అందరూ అభివృద్ధి వైపు దృష్టి సారించాలి**
**-ప్రజలకు అధికారులు, ప్రజా ప్రతినిధులు బాధ్యతాయుతంగా ఉండాలి**
**-రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 31 :** పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో రూ. 50 లక్షల నిధులతో పెద్దపల్లి మండలం రాఘవాపూర్ వద్ద నూతనంగా నిర్మించబోయే కంపోస్టింగ్ షెడ్ కు శంకుస్థాపన చేసి అనంతరం మున్సిపల్ పారిశ్యుద్ధ కార్మికులకు దుస్తులు పంపిణీ చేసి వన మహోత్సవంలో బాగంగా మొక్కలను రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పంపిణీ చేశారు.అనంతరంపెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు ముఖ్య అతిథిగా పాల్గొని అధికారులకు మరియు పట్టణ కౌన్సిలర్లకు పెద్దపల్లి పట్టణ అభివృద్ధి పట్ల పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...పెద్దపల్లి పట్టణానికి సంబందించి రాఘవపూర్ గ్రామంలో డంపింగ్ యార్డ్ వద్ద స్టేట్ ఫైనాన్స్ కమిషన్ నిధుల ద్వారా రూ.50 లక్షలతో డి.ఆర్.సి.సి ఓ కంపోస్టింగ్ షెడ్ నిర్మాణం కోసం టెండర్లు పూర్తి చేసుకొని ఈరోజు సోమవారం రోజున నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగింది అని అలాగే రాబోయే ఆరు మాసాల్లో అట్టి నిర్మాణాన్ని ప్రారంభించుకునేలా మున్సిపల్ కమిషనర్ గారు మరియు మున్సిపల్ చైర్మన్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచనలు చేయడం జరిగిందని తెలిపారు. రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించి పేదల సొంతింటి కళను నెరవేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని ఆ పథకంలో బాగంగా పెద్దపల్లి పట్టణంలో రంగపల్లి శుభాష్ నగర్,లో నిర్మాణం పూర్తి అయిన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించుకోవడం జరిగింది అని అన్నారు. రానున్న రోజుల్లో రెండో విడుత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు. అలాగే అర్హులైన ఆర్హీలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. పెద్దపల్లి పట్టణంలో ఇప్పటి వరకే చాలా అభివృద్ధి పనులను పూర్తి చేసుకున్నామని పట్టణ ప్రజల సహకారంతో జెండా చౌరస్తా నుండి మసీద్ చౌరస్తా వరకు రోడ్డు వెడల్పు పనులు చేయడం జరుగుతుందని దసరా వరకు రోడ్డు పనులు పూర్తి చేస్తామని అభివృద్ధి కోసం ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, మరియు కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు మరియు మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మంథని అభివృద్ధిపై మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక దృష్టి

**-రూ.9 కోట్లతో అంతర్గత సీసీ రోడ్లు.. రూ.15 కోట్లతో రోడ్డు విస్తరణ, డ్రైనేజీ పనులు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 31 :** మంథనిపట్టణ అభివృద్ధిపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలు, ప్రధాన రహదారుల విస్తరణ, సెంట్రల్ లైటింగ్ తదితర మౌలిక వసతుల అభివృద్ధి పనులు కొనసాగు తున్నాయి.ఇందులో భాగంగా వినాయక టెంపుల్ నుంచి ఎరుకల గూడెం వరకు, వినాయక టెంపుల్ నుంచి తమ్మిచెరువు కట్ట వరకు సీసీ రోడ్ల, డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టారు. మంథని పట్టణంలోని వివిధ వార్డుల్లో అంతర్గత సీసీ రోడ్ల అభివృద్ధికి సుమారు రూ.9 కోట్లు కేటాయించి ఆగస్టు 19న పనులకు శంకుస్థాపన చేశారు. బ్రిడ్జి రోడ్డు నుంచి బస్ డిపో వరకు రోడ్డు విస్తరణ, డ్రైనేజీ నిర్మాణానికి రూ.15 కోట్లతో పనులు చేపట్టేందుకు చర్యలు ప్రారంభించారు. గాంధీచౌక్-అంబేద్కర్ చౌక్ రోడ్డు విస్తరణ,సెంట్రల్ లైటింగ్, అంబేద్కర్ చౌక్-ముత్యాలమ్మ ఆలయం వరకు రోడ్డు విస్తరణ, క్యాంప్ ఆఫీస్ రోడ్డు అభివృద్ధి పనులకు కూడా నిధులు కేటాయించారు.మంథని నియోజకవర్గం లో గత రెండున్నరేళ్లలో సుమారు రూ.800 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు నిధులు కేటాయించినట్లు ఆగస్టు 19న జరిగిన కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ఇతర మంత్రులు వెల్లడించారు. ఇటీవల రూ.164 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరిగాయి. మంథని డిపో నుంచి డిగ్రీ కళాశాల వరకు రహదారి అభివృద్ధికి రూ.21 కోట్లు కేటాయించారు. నియోజకవర్గం లోని పలు మండలాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి రూ.5.25 కోట్ల నిధులు మంజూరయ్యాయి. కాంట్రాక్టర్ కూడా పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, వినాయక టెంపుల్ నుండి ఎరుకల గూడెం, వినాయక టెంపుల్ నుండి తమ్మిచెరువు కట్ట మార్గాల్లో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి, కౌన్సిలర్లు పెంటరి రాజు, ఎల్లంకి వంశీ లు సోమవారం పరిశీలించారు. పనుల నాణ్యత, పురోగతిని పరిశీలించి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాల ని సూచించారు. పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలు, లైటింగ్ తదితర మౌలిక వసతుల అభివృద్ధి పనులు పూర్తయితే పట్టణ రూపురేఖలు మారనున్నాయని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# హుజురాబాద్‌లో ఆర్టీసీ కార్గో సేవలు పునఃప్రారంభం



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 31 :** గత నెల రోజులుగా నిలిచిపోయిన ఆర్టీసీ కార్గో సేవలు, నూతన టెండర్ ప్రక్రియ పూర్తవడంతో తిరిగి పునఃప్రారంభమయ్యాయి. స్థానిక బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్గో కేంద్రాన్ని డిపో మేనేజర్ రవీంద్రనాథ్ ప్రారంభించారు. పీసీసీ ఏజెంట్, కార్గో నిర్వాహకులు గూటం ప్రశాంత్ ఈ కార్యక్రమంలో ఉన్నారు. ఈ సందర్భంగా డీఎం రవీంద్రనాథ్ మాట్లాడుతూ,పాత టెండర్ గడువు ముగియడంతో తాత్కాలికంగా ఆగిన కార్గో సేవలను,తాజా టెండర్ ప్రక్రియ పూర్తిచేసుకుని ప్రజలకు మరింత వేగ వంతంగా అందించేందుకు పునరుద్ధ రించినట్లు తెలిపారు. వ్యాపారులు, సామాన్య ప్రజల సరుకులను అత్యంత భద్రంగా,తక్కువ చార్జీలతో గమ్య స్థానాలకు చేరవేసేందుకు ఆర్టీసీ కార్గో ఎంతో నమ్మకమైనదని అన్నారు.ప్రైవేట్ ట్రావెల్స్, కొరియర్ సంస్థలతో పోలిస్తే ఆర్టీసీకార్గో ఎంతో విశ్వసనీయ మైనదని ,స్థానిక ప్రజలు,వ్యాపారులు ఈ సేవల ను సద్వినియోగంచేసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో హుజురా బాద్ డిపో సీఐ (కంట్రోలర్ ఇన్‌స్పెక్టర్) అంజలి,కార్గో నిర్వాహకులు గూటం ప్రశాంత్,డిపో పర్యవేక్షక అధికారులు, ఆర్టీసీ డ్రైవర్లు,కండక్టర్లు,గ్యారేజ్ సిబ్బందితో పాల్గొన్నారు.

# నారాయణపూర్ నుండి బండలింగంపల్లి వరకు రోడ్డు మరమత్తులు పూర్తి చేయాలి



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట ఆగస్టు 31 :** మండల స్థాయి ప్రజా వాణి కార్యక్రమంలో స్థానిక అధికారులు ఎంపీడీఓ గారికి నారాయణపురం బండలింగంపల్లి గ్రామ ప్రజలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పట్ల వినతి పత్రం అందజేశారు.గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అధికారులు స్పందించాక పోవడం వలన నారాయణపూర్ బండలింగంపల్లి గ్రామ ప్రజలు ఇబ్బందిదాయకంగా మారి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని నారాయణపూర్ గ్రామ ప్రజలు మరియు బండలింగంపల్లి గ్రామ ప్రజలు అలాగే వాహన దారులు చుట్టూ పక్కల గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు చాలా ఇబ్బందులు గురువుతున్నారు కావున అధికారులు చొరవ తీసుకుని వెంటనే మరమ్మత్తులు చేయించాలని గౌరవ ఎంపీడీఓ సత్తయ్య కు ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం అందచేశారు,

# వీణవంకలో యూరియా కొరతను తీర్చాలి

**-ప్రజావాణిలో రైతుల వినతి**



**చురకలు విలేఖరి వీణవంక ఆగస్టు 31 :** వీణవంక మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాల్లో యూరియా దొరక్క తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, తక్షణమే యూరియా అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు ప్రజావాణిలో ఎంపీడీవో రవి సుధాకర్‌కు వినతిపత్రం అందజేశారు. కరీంనగర్ జిల్లాలోని మిగతా అన్ని మండలాల్లో ఎరువుల నిల్వలు పుష్కలంగా ఉన్నప్పటికీ, వీణవంక మండలంలో మాత్రం ఆన్‌లైన్ పోర్టల్‌లో ఒక్క యూరియా బస్తా కూడా నిల్వ ఉన్నట్లు చూపించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పంటలకు ఎరువులు వేసే కీలక సమయంలో యూరియా లభించకపోవడంతో పంటల దిగుబడిపై ప్రభావం పడుతుందని వాపోయారు.రైతుల సమస్యను దృష్టిలో ఉంచుకుని మండలంలోని ప్రతి ఫర్టిలైజర్ దుకాణంలో సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉండేలా ఉన్నతాధికారులు చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు కె. కుమారస్వామి, ఎన్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వరదతో కొట్టుకుపోయిన భూములకు నష్టపరిహారం ఇవ్వాలి



**చురకలు విలేఖరి వీణవంక ఆగస్టు 31 :** వీణవంక మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో చెక్ డ్యామ్ కరకట్ట సరిగా నిర్మించకపోవడం వల్ల వరదలకు కొట్టుకుపోయిన సుమారు 10 ఎకరాల రైతు భూములను వెంటనే చదును చేసి, బాధితులకు నష్టపరిహారం అందించాలని ఈ మేరకు సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సుంకర సంపత్,మండల కార్యదర్శి పిల్లి రవి యాదవ్ బాధిత రైతులతో కలిసి ప్రజావాణిలో వినతిపత్రం చేశారు.2021లో నిర్మించిన చెక్ డ్యామ్ కరకట్ట తెగిపోవడంతో రైతుల భూములు సాగుకు పనికిరాకుండా పోయాయని,గతంలో అధికారులు,కాంట్రాక్టర్ హామీ ఇచ్చినా ఇంతవరకు ఎలాంటిచర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే భూములను పునరుద్ధరించి పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని వారు కోరారు. వీరి వెంట రైతులు సంగ మల్లేష్, మండల గట్టయ్య, మండల చంద్రమౌళి,మండల కొమురయ్య, మండల రాజయ్య, వంతడుపుల సంపత్, రాజా లింగం, మండల నాగరాజు ఉన్నారు.

## 31 మంది సర్వేయర్ల లైసెన్సులు రద్దు అన్యాయం

**-బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి) ఆగస్టు 31 :** పెద్దపల్లి జిల్లాలో 31 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్ల లైసెన్సులను రద్దు చేయడాన్ని బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ఎక్కడా లేని విధంగా పెద్దపల్లి జిల్లాలోనే అత్యధిక సంఖ్యలో సర్వేయర్ల లైసెన్సులు రద్దు చేయడం అన్యాయమని ఆరోపించారు.లైసెన్సుల రద్దుతో ఉపాధి కోల్పోయిన సర్వేయర్లకు ఆమె సంఘీభావం ప్రకటించారు. ప్రభుత్వ నిర్ణయంపై తెలంగాణ లైసెన్స్‌డ్ సర్వేయర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. రద్దు చేసిన లైసెన్సుల విషయంలో ప్రభుత్వం పునరాలోచించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో లైసెన్సెడ్ సర్వేయర్ల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అరవింద్, రాష్ట్ర సలహాదారు గోవర్ధన్, జిల్లా నాయకులు తిరుపతి, సురేష్, గోపి, అభిలాష్‌తో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## అక్కపల్లి గ్రామంలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 31 :** ఎల్లారెడ్డిపేట మండలం అక్క పల్లి గ్రామంలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాదాసు స్రవంతిబాబు పంచాయతీ సెక్రటరీ దేవేంద్ర వార్డ్ మెంబర్లు వర్కుటి రాజు మందాటి ఆంజనేయులు పిట్టల లక్ష్మీ మోహన్ ముక్క లింగవ ఎల్లయ్య కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు జంగా భూమి రెడ్డి డీలర్ పునుగుంటి రమాదేవి గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్న డా. శరణ్య మారుతి యాదవ్

**-సమాజ సేవలో భాగంగా ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాము**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 31 :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో ఈరోజు నిర్వహించిన పలు ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ పూజా కార్యక్రమాల్లో లయన్ డా. శరణ్య మారుతి యాదవ్ పాల్గొని, నూతన గృహాల్లోకి అడుగుపెట్టిన కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..సొంతింటి కల ప్రతి పేద కుటుంబానికి ఒక గొప్ప స్వప్నమని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఆ కల సాకారం కావడం ఆనందదాయకమని అన్నారు.నూతన గృహాల్లో సుఖశాంతులు, ఆరోగ్యం,ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు మరింత మంది పేద కుటుంబాలకు చేరాలని ఆమె కోరారు. సమాజ సేవలో భాగంగా ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.

# రేషన్ బియ్యం పంపిణీ గడువు రెండు వారాలు పెంచాలి

**-బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గండ్రత్ రమేష్ డిమాండ్**




**చురకలు ప్రతినిధి,నిర్మల్, ఆగష్టు, 31 :** తెలంగాణ రాష్ట్రంలోని రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ బియ్యం పంపిణీకి కేవలం ఒక్కరోజు గడువు ఇవ్వడం వల్ల నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గండ్రత్ రమేష్ అన్నారు. లబ్ధిదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రేషన్ బియ్యం పంపిణీ గడువును కనీసం రెండు వారాల పాటు పొడిగించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేషన్ బియ్యం పంపిణీకి తగినంత సమయం లేకపోవడంతో అనేక మంది పేద లబ్ధిదారులు తమకు రావాల్సిన బియ్యాన్ని పొందలేక నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత శాఖ జిల్లా అధికారుల నిర్లక్ష్యం కారణంగా రేషన్ షాపులకు బియ్యం సకాలంలో సరఫరా కాకపోవడంతో లబ్ధిదారులకు నిర్ణీత సమయంలో బియ్యం అందలేదని ఆరోపించారు.అదేవిధంగా కొంతమంది రేషన్ డీలర్లు కూడా అధికారిక సమయపాలన పాటించకపోవడం వల్ల లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొందరు డీలర్లు రోజులో కేవలం గంటపాటు మాత్రమే రేషన్ షాపులు తెరిచి, మిగతా సమయం మూసివేస్తున్నారని ఆరోపించారు. ఫలితంగా అనేక రేషన్ షాపుల్లో ఇప్పటివరకు 60 శాతం కూడా బియ్యం పంపిణీ జరగలేదని పేర్కొన్నారు. మరికొందరు డీలర్లు రేషన్ పంపిణీ సమయంలో అందుబాటులో లేకుండా విహారయాత్రలకు వెళ్లడం వంటిఘటనలు కూడా చోటుచేసు కున్నాయని అన్నారు. లబ్ధిదారులు ఇన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని గండ్రత్ రమేష్ విమర్శించారు. రేషన్ బియ్యం పంపిణీలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవడంతో పాటు బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్న రేషన్ డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యం వహించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం చేస్తున్న రేషన్ డీలర్లను తొలగించి వారి స్థానంలో కొత్త డీలర్లను నియమించాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు గండ్రత్ రమేష్ తెలిపారు

# మంత్రి శ్రీధర్ బాబుతోనే అభివృద్ధి

**-ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 31 :** రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతోనే నియోజకవర్గ మరియు కమాన్ పూర్ మండలం అభివృద్ధి చెందుతుందని ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు అన్నారు. సోమవారం ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేశారు.జూలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నరిగె వెంకటమ్మ పర్వతాలు ఇందిరమ్మ ఇంటి ముగ్గు పోయి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు హాజరు కావడం జరిగింది ఈ సందర్భంగా నరిగ వెంకటమ్మ గత పది సంవత్సరాల కాలముగా డబుల్ బెడ్ రూమ్ కోసం ఎన్ని అర్జీలు పెట్టుకున్నప్పటికీ తమకు అవకాశం రాలేదని గౌరవ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లడం తోటి ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు అదే విధంగా ఇందిరమ్మ కమిటీ చైర్మన్గా ఉన్న భూస తిరుపతి బొజ్జ సతీష్ అన్న శ్యామల బండి సౌమ్య ఇరువురాల కుమార్ మరియు వారితోపాటు వార్డు మెంబర్ చొప్పరి సంతోష్ వేముల సత్యనారాయణ జూలపల్లి గ్రామ కార్యదర్శి సదానందం హౌసింగ్ ఏఈ రేఖ ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఏం సి చైర్మన్ వైనాల రాజు మాట్లాడుతూ పేదవారి సొంత ఇంటి కలలు నెరవేర్చాలని లక్ష్యం తో శ్రీధర్ బాబు ముందుచూపుతోటి జూలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి కార్యక్రమం చేపట్టడం జరిగిందని తద్వారా అర్హులైన పేద వారందరికీ ఇండ్ల మంజూరి విడతల వారిగా చేస్తామని జూలపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని వారు చెప్పడం జరిగింది.

### యువ పారిశ్రామికవేత్తలను

# ప్రోత్సహించడం కోసమే ఐకాన్ అవార్డ్స్ ప్రధానం

**-వి. ఎస్. ఎస్.ఎస్ చైర్మన్ డా, సురభి శ్రీధర్**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 31 :** యువ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడం కోసమే ఐకాన్ అవార్డ్స్ అని. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండ్ అండ్ చైర్మన్ డాక్టర్ సురభి శ్రీధర్ తెలిపారు. ఆదివారం రాత్రి హైదరాబాద్ కింగ్ కోటి, తిలక్ రోడ్, బొంగులకుంటలోని తెలంగాణ సరస్వతి పరిషత్ ఆడిటోరియంలో స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో, స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ,సంస్థల ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్. డా, ఆకుల రమేష్ ఆధ్వర్యంలో పలు రంగాలలో సేవలందిస్తున్న సామాజిక సేవలకు, ప్రజా ప్రతినిధులకు పారిశ్రామిక వేత్తలకు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులకు అవార్డుల ప్రధానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ సురభి శ్రీధర్ తోపాటు డాక్టర్ గూడూరి చెన్నారెడ్డి,డాక్టర్ కుంట సురేష్,డాక్టర్ కోడెల మంజుల డాక్టర్ పి జి సుదర్శన్ హాజరయ్యారు. అనంతరం యువ పారిశ్రామిక వేత్త లియో లైఫ్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత పంజాల శివకుమార్ కు బిజినెస్ ఐకాన్ అందించడం జరిగింది.అనంతరం అదిదులు మాట్లాడారు.చిన్న వయసు లోనే బిజినెస్ రంగంలో అడుగు పెట్టి ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తు స్వయంకృషితో ముందుకు సాగితే గొప్ప విజయం సాధించవచ్చు అనే సంకల్పంతో ముందుకు వెళుతూ లియో లైఫ్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ను ఏర్పాటు చేసి ఎంతోమందికి ఉపాధిని కల్పిస్తున్న పంజాల శివకుమార్ కు బిజినెస్ ఐకాన్ అవార్డు ను అందించడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం అవార్డు గ్రహీత శివకుమార్ మాట్లాడారు. తన విజయానికి తొలి అడుగు ఈ ఐకాన్ అవార్డు అని. అవార్డుకు సహకరించిన వెలుగు సామాజిక స్వచ్ఛత సంస్థ చైర్మన్ డాక్టర్ సురభి శ్రీధర్ కు, అవార్డును అందించిన డాక్టర్ ఆకుల రమేష్ కు. కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని శివ తెలిపారు. శివకుమార్ కు అవార్డు రావడం పట్ల లియో లైఫ్ సంస్థ సభ్యులు తోపాటు పలువురు శు భాకాంక్షలు తెలిపారు.

# వాహన మరమ్మతుల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 31 :** వాహన మరమ్మతుల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం జరుగుతోందని 15వ వార్డు కౌన్సిలర్ అల్లాల సరిత– రమేష్ రావు, 50వ వార్డు కౌన్సిలర్ ములస్తం లావణ్య మహేష్ ఆరోపించారు. సోమవారం వారు మాట్లాడుతూ మున్సిపల్ సాధారణ సమావేశంలో శానిటేషన్ విభాగంలో వాహనాలు రిపేర్లు ఉన్నాయని చెబుతూనే జూలై నెలలో డీజిల్ ఖర్చు 11 లక్షల 83 వేల 630 రూపాయలు అయినట్లు బిల్లులు చూపించారని, గత నెలకు ఈ నెలకు 2 లక్షల 20 వేల 630 అదనంగా ఖర్చు ఎలా అయిందో చెప్పాలని డిమాండ్




చేశారు. వాహనాలు నడవకున్నా నడిచినట్లు చూపిస్తూ, చిన్న రిపేర్లకు లక్షల్లో బిల్లులు పెడుతున్నారని, మెకానిక్ ఉన్నా బయట రిపేర్లు చూపించడం, జియో ట్యాగింగ్ కు 9 లక్షలు ఖర్చు పెట్టినా కొన్ని వాహనాలకే ట్యాగింగ్ ఉండటంపై అనుమానాలు వ్యక్తం చేశారు. జగిత్యాల మున్సిపాలిటీలో 294 మంది కార్మికులు ఉన్నారని, పని చేసిన వారికి జీతాలు రాక, చేయని వారికి పూర్తి జీతం రావడంతో ప్రజాధనం వృధా అవుతోందని, కొందరికే బయోమెట్రిక్ హాజరు అమలు చేయడం సరికాదన్నారు. చింతకుంట చెరువులో మురికి కాలువ నీరు చేరి నీరు కలుషితమై, చేపలు మరణించి మత్స్య కుటుంబాలు నష్టపోతున్నాయని, గణపతి, బతుకమ్మ నిమజ్జనం జరిగే చెరువును కాపాడాలని, ఒక విభాగం పనులను మరో విభాగం అధికారులు నిర్వహించడం చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా, అవినీతి లేకుండా పారదర్శకంగా పనులు జరిగేలా చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు.

## ఆదర్శ మోడల్ స్కూల్ విద్యార్థులకు

# బస్ సౌకర్యం కల్పించాలని రాస్తారోకో

**చురకలు ప్రతినిధి,కోరుట్ల, ఆగస్టు31 :** ఆదర్శ మోడల్ స్కూల్ (కల్లూరు)కు వెళ్లే సుమారు 300 మంది విద్యార్థులకు సరిపడా బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం కల్లూరు రోడ్ సబ్‌స్టేషన్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. విద్యార్థుల కోసం ప్రస్తుతం కేవలం రెండు బస్సులు మాత్రమే కేటాయించగా సోమవారం ఒక్క బస్సు మాత్రమే రావడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గతంలోనూ ఇదే సమస్యపై బీజేపీ ఆధ్వర్యంలో




అధికారులకు మెమొరాండం సమర్పించినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని బీజేపీ నాయకులు తెలిపారు. విద్యార్థుల సమస్యను దృష్టిలో ఉంచుకొని బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి మ్యాకల గణేష్ విద్యార్థులతో కలిసి కల్లూరు రోడ్ సబ్‌స్టేషన్ వద్ద బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. అనూప్ రావు, కోరుట్ల పట్టణ బీజేపీ అధ్యక్షుడు కస్తూరి లక్ష్మీనారాయణ రాస్తారోకోకు సంఘీభావం తెలిపారు.సమాచారం అందుకున్న స్థానిక ఎస్ఐ శ్యామ్ రాజ్ సంఘటనా స్థలానికి చేరుకుని డిపో మేనేజర్‌ను పిలిపించి విద్యార్థుల బస్సు సౌకర్యంపై చర్చించారు. ఎస్ఐ సమక్షంలో ప్రతిరోజూ మూడు బస్సులను క్రమం తప్పకుండా నడపాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. దీనిపై డిపో మేనేజర్ సానుకూలంగా స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రాస్తారోకోను విరమించారు. విద్యార్థుల సమస్య పరిష్కారానికి సహకరించిన ఎస్ఐ శ్యామ్ రాజ్‌కు బీజేపీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## సింగల్ విండో పాలకవర్గ సభ్యులకు

# శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**చురుకలు విలేఖరి,మల్యాల ఆగస్టు 31 :** చొప్పదండి నియోజకవర్గం లోని మల్యాల మండలం పోతారం గ్రామంలో జరిగిన సింగల్ విండో చైర్మన్ పాలకవర్గ సభ్యుల ఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా హాజరై చైర్మన్గా నియమితులైన కొల్లూరి గంగాధర్, వైస్ చైర్మన్ నల్ల వసంత అలాగే పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, రైతన్నలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్యాల మండల పార్టీ అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు చెవుల మద్ది శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క అనిల్, సర్పంచులు గోదాదేవి, విజయ్ కుమార్, బద్దం సంధ్య, సింగల్ విండో చైర్మన్లు రామలింగారెడ్డి, నేరెళ్ల సతీష్ రెడ్డి, దొంగ ఆనంద్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో పెళ్లి వేడుకల్లో

# పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 31 :** కమాన్ పూర్ ఎంపీడీవో సాదినేని ప్రియాంక పెళ్లి వేడుకల్లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. కరీంనగర్లో ప్రియాంక అరుణ్ కుమార్ ల వివాహ వేడుకలు ఒక ఫంక్షన్ హాల్ లో జరిగాయి. ఈ సందర్భంగా నూతన వధూవరులను మంత్రి శ్రీధర్ బాబు ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్, సర్పంచులు రంగు సత్యనారాయణ గౌడ్,గుమ్మడి శ్రీనివాస్,పొనగంటి కుమార్, బొంగోని సదయ్య గౌడ్, ఉప సర్పంచ్ వడ్నాల శ్రీనివాస్, నాయకులు కటకం రవీందర్,కటకం నారాయణ, కమ్మగొని మల్లయ్య,గుమ్మడి సతీష్ మల్యాల మహేష్,పంజా సాయిరాం గౌడ్, సీనియర్ జర్నలిస్టు జబ్బార్ ఖాన్, సోషల్ మీడియా పెద్దపల్లి జిల్లా ఇన్చార్జి ఆరెల్లి కిరణ్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి



**చురకలు విలేకరి రాయికల్, ఆగస్టు 31 :** రాయికల్ మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీంధర్ తల్లి లక్ష్మి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి జీవన్ రెడ్డి సోమవారం పరామర్శించి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట నాయకులు గోపి రాజారెడ్డి,మ్యాకల రమేష్,తురగ శ్రీధర్ రెడ్డి, కొయ్యేడి మహిపాల్,బత్తిని నాగరాజు, మల్లేష్,దివాకర్,రాకేష్, సాయి కుమార్,కడకుంట్ల నరేష్,మోబిన్, తదితరులు ఉన్నారు.

# న్యాయవాది మృతి పట్ల సంతాపం



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 31 :** కోరుట్లకు చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది చాప కిషోర్ ఆదివారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందడం పట్ల ధర్మపురి బార్ అసోసియేషన్ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది.వారి మృతికి సంతాప సూచకంగా ధర్మపురి బార్ అసోసియేషన్ న్యాయవాదులు మౌనం పాటించి, కోర్టు విధులకు దూరంగా ఉన్నారు. చాప కిషోర్ అకాల మరణం న్యాయవాద సమాజానికి తీరని లోటని పేర్కొంటూ, వారి కుటుంబ సభ్యులకు ధర్మపురి బార్ అసోసియేషన్ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. న్యాయవాదులు గడ్డం లింగారెడ్డి, రామడుగు రాజేష్, రౌతు రాజేష్, మామిడాల శ్రీకాంత్, ఇమ్మడి శ్రీనివాస్, జాజాల రమేష్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చేతివ్రాత అభివృద్ధిపై శిక్షణ

**చురకలు విలేకరి, మల్యాల, ఆగస్టు 31 :** మండలంలోని ముత్యంపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల చేతివ్రాతను మెరుగుపరిచేందుకు సోమవారం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మర్రి మల్లేశం, పూదూరి గంగస్వామి ఆధ్వర్యంలో విద్యార్థులకు చక్కటి చేతివ్రాత, అక్షరాల ఆకృతి, రాతలో స్పష్టత తదితర అంశాలపై శిక్షణ అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆసక్తిగా శిక్షణలో పాల్గొని చేతివ్రాతను మెరుగుపరుచుకునేందుకు పలు అంశాలను నేర్చుకున్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు మంచి చేతివ్రాత అలవాటును పెంపొందించడం అభినందనీయమని గ్రామ సర్పంచ్ దారం ఆదిరెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజయ్య, ఉపసర్పంచ్ కందరి ముత్యంరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, విష్ణువర్ధన్‌రెడ్డి, దశరథ్‌రెడ్డి, శ్రీనివాస్, గంగ, అనూష తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**చురకలు విలేకరి, మల్యాల, ఆగస్టు 31:** తాటిపల్లి 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ మానాల ఫీడర్‌లో చెట్ల కొమ్మల తొలగింపు పనులు చేపట్టనున్న నేపథ్యంలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మల్యాల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ డి. దయానంద్ ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో తాటిపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని మల్యాల గ్రామ వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. వ్యవసాయ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

# 10వేల ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకి కృషి చేస్తా

**-రాజకీయాల కతీతంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎంపిక**
**-జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**



**చురకలు విలేకరి, రాయికల్, ఆగస్టు 31 :** నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు జగిత్యాల నియోజకవర్గానికి 10వేల ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకి కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.సోమవారం రాయికల్ పట్టణానికి చెందిన ఇందిరమ్మ లబ్ధిదారులు తాటిపాముల మంజూష రాజశేఖర్, మండలంలోని చింతలూరు గ్రామానికి చెందిన కండ్ల పెల్లి భీమరాజు నర్సయ్య, రామజీపేట గ్రామానికి చెందిన సుర మౌనిక విజయ్, కమిరె లక్ష్మి రాజం,ఇటిక్యాల గ్రామానికి చెందిన నేరెళ్ల కిష్టమ్మ లక్ష్మయ్య లకు చెందిన ఇందిరమ్మ గృహప్రవేశాలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించి కానుకలు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గానికి మొదటి విడత 3500,2వ విడత 2 వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయన్నారు.గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలతో పండగ వాతావరణం నెలకొందన్నారు. జగిత్యాల పట్టణానికి 4500 డబల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరు చేసిన కేసీఆర్ కు అదేవిదంగా మౌలిక సదుపాయాలు కల్పన కోసం 36 కోట్లు నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి లకు ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్న అన్నారు.రేవు దాటాక తెప్ప తగిలేసే రకం కాదు నేను అని జగిత్యాల నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి సంక్షేమ రెండు చేకూర్చే విధంగా కృషి చేస్తానన్నారు.ఒక్కో గ్రామానికి 20 చొప్పున ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా దాదాపు 1 కోటి రూపాయల నిధులు లబ్ధిదారుల ఖాతాలో నేరుగా జమ అయ్యాయన్నారు.గత ప్రభుత్వంలో గ్రామాల్లో ఇండ్ల మంజూరు చేయలేక పోయామని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సొంత స్థలం ఉన్న నిరుపేద కుటుంబాలకు 5 లక్షల రూపాయలతో సొంతింటి కల నెరవేరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటిపేల్లి గంగారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ మల్లారెడ్డి,సర్పంచులు వనిత రమేష్,మోహన్,అంజన్న, మల్లేశం,బోదాసు చంద్రశేఖర్,నీరటి శ్రీనివాస్,కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్, కో ఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్,రాయికల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వాసం రాజేందర్,నాయకులు కోల శ్రీనివాస్, తంగెళ్ల రమేష్,అచ్యుత్ రావు,గన్నే రాజారెడ్డి,మహేందర్ బాబు,మచ్చ శేఖర్,మురళి,రాజేష్, ముఖీద్,మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్,సామల్ల వేణు, జలెందర్, గుజ్జుల మోహన్ రెడ్డి,భూమేష్,పడిగేల నర్సింహా,అంబాల రాము, తదితరులు పాల్గొన్నారు.

# క్షుద్ర పూజల పేరుతో రూ.62 లక్షల మోసం

**-అనారోగ్యం నయం చేస్తామంటూ మహిళను నమ్మించి డబ్బుల వసూలు..**
**-ఇద్దరు నిందితుల అరెస్ట్**



**చురకలు ప్రతినిది,ఎల్లారెడ్డిపేట ఆగస్టు 31 :** క్షుద్ర పూజలు, మంత్రాలు, తంత్రాలు, చేతబడులు, దిష్టి తొలగింపు పేరుతో అమాయకులను నమ్మించి భారీగా డబ్బులు వసూలు చేసిన ఇద్దరు వ్యక్తులను సిరిసిల్ల పోలీసులు అరెస్ట్ చేశారు. అనారోగ్యం నయం చేస్తామని నమ్మించి ఓ మహిళ నుంచి సుమారు రూ.62 లక్షలు వసూలు చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితుల నుంచి రూ.30.50 లక్షల నగదు, రెండు సెల్‌ఫోన్లు, రెండు బెల్లంతో తయారు చేసిన బొమ్మలు, పసుపు, కుంకుమ తదితర పూజా సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే వెల్లడించారు.పోలీసుల వివరాల ప్రకారం.. కరీంనగర్ మంకమ్మతోటకు చెందిన తురుపాటి శ్యాం కుమార్ (57), తండ్రి రాంచందర్, ప్రస్తుతం హైదరాబాద్ తూముకుంటలో నివాసం ఉంటూ భద్రకాళి పూజా సామాగ్రి దుకాణం నిర్వహిస్తున్నాడు. వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం గ్రామానికి చెందిన పత్తెం లక్ష్మీరాజం (60), తండ్రి దుర్గయ్య, ఇతడికి పరిచయస్తుడు. లక్ష్మీరాజం క్షుద్ర పూజలు, మంత్రాలు, తంత్రాలు చేస్తానని చెప్పి ప్రజలను నమ్మించేవాడని పోలీసులు తెలిపారు.ఇద్దరూ కలిసి పూజలు, దీర్ఘకాలిక వ్యాధుల నివారణ, దిష్టి తొలగింపు, చేతబడుల నివారణ పేరుతో అమాయకుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేయాలని పథకం వేసుకున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో హైదరాబాద్ ఉప్పల్‌కు చెందిన బండారి లత జనవరిలో పూజా సామాగ్రి కోసం శ్యాం కుమార్ దుకాణానికి వెళ్లగా, ఆమె అనారోగ్యాన్ని ఆసరాగా చేసుకుని క్షుద్ర పూజల ద్వారా నయం చేస్తామని నమ్మించినట్లు తెలిపారు.ఫిబ్రవరిలో సిరిసిల్ల పాత బస్టాండ్ వద్ద లతను లక్ష్మీరాజంకు పరిచయం చేశారు. పూజలు, పూజా సామాగ్రి ఖర్చుల పేరుతో మొదట రూ.10 లక్షలు, అనంతరం యాదగిరిగుట్ట వద్ద రూ.21 లక్షలు, కాశీలో రూ.13 లక్షలు నగదుగా తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అదేవిధంగా వివిధ బ్యాంకు ఖాతాలకు విడతల వారీగా డబ్బులు బదిలీ చేయించి మొత్తం సుమారు రూ.62 లక్షలు వసూలు చేసినట్లు పేర్కొన్నారు.అయితే డబ్బులు తీసుకున్నప్పటికీ అనారోగ్యం నయం కాకపోవడంతో లత తన డబ్బులు తిరిగి ఇవ్వాలని నిందితులను కోరింది. దీంతో క్షుద్ర పూజలు, చేతబడులతో తనను, తన కుటుంబాన్ని చంపేస్తామని బెదిరించినట్లు పోలీసులు తెలిపారు. అంతేకాకుండా భవిష్యత్తులో బ్లాక్‌మెయిల్ చేసేందుకు తెల్ల కాగితాలపై ఆమె సంతకాలు తీసుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఆమె పొలంలో గుప్త నిధులు ఉన్నాయని, వాటిని వెలికితీసి డబ్బులు ఇస్తామని కూడా నమ్మించినట్లు తెలిపారు.ఈ నెల 23న డబ్బులు తిరిగి ఇస్తామని చెప్పి సిరిసిల్ల పాత బస్టాండ్‌కు రావాలని లతను పిలిపించి నిందితులు అక్కడికి రాకపోవడంతో ఆమె పోలీసులను ఆశ్రయించింది. ఫిర్యాదు మేరకు సిరిసిల్ల పోలీసులు Crime No.478/2026, U/s 318(4), 316(2), 308(5) r/w 3(5) BNS, Sec.7 of Drugs and Magic Remedies Act, 1954 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా అగ్రహారం గ్రామంలోని లక్ష్మీరాజం ఇంటి వద్ద ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని, వారి నుంచి రూ.30,50,000 నగదు, రెండు సెల్‌ఫోన్లు, రెండు బెల్లం బొమ్మలు, పసుపు, కుంకుమ తదితర పూజా సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ తెలిపారు.నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన డీఎస్పీ నాగేంద్రచారి, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ గణేష్తో పాటు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ప్రత్యేకంగా అభినందించారు. క్షుద్ర పూజలు, చేతబడులు, గుప్త నిధులు, అనారోగ్యం నయం చేస్తామనే పేరుతో మోసాలకు పాల్పడే వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

# ఇనుప సామగ్రి కుప్పలతో ఇక్కట్లు

**-ప్రజావాణిలో 7వ వార్డు ప్రజల ఫిర్యాదు**

**చురకలు విలేకరి,మెట్‌పల్లి, ఆగస్టు 31:** మెట్‌పల్లి పట్టణంలోని 7వవార్డులో ఇళ్ల పరిసరాల్లో పేరుకుపోయిన పాత ఇనుప సామగ్రి,ఇతర వ్యర్థాలను తొలగించాలని కోరుతూ కాలనీ వాసులు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.ఇనుప సామగ్రి కుప్పల కారణంగా పందికొక్కులు,దోమలు, ఎలుకలు,పాములు సంచరిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి



దుకాణాలను తొలగించి పరిసరాలను శుభ్రం చేయాలని కోరారు.

# భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలి



**-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**
**-రాష్ట్రంలోని రైల్వే లైన్ల నిర్మాణం, విస్తరణ కోసం భూసేకరణ, పనుల పురోగతి తదితర అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**
**-హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**చురకలు ప్రతినిధి సిరిసిల్ల, ఆగస్టు 31 :** రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు కావలసిన భూ సేకరణ పనులు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు.సోమవారం రాష్ట్రంలోని రైల్వే లైన్ల నిర్మాణం, విస్తరణ కోసం భూసేకరణ, పనుల పురోగతి, డబ్లింగ్ పనులు తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, రాష్ట్ర రోడ్డు, రవాణా శాఖ ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్ తో కలిసి ఆయా జిల్లాల కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. రాష్ట్రంలోని ప్రధాన రైల్వే లైన్ల నిర్మాణం, విస్తరణ, ఎప్పటివరకు పూర్తి చేస్తారు? స్టేషన్ల ఆధునీకరణ, పురోగతి కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ .. రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టుల విస్తరణకు అవసరమైన భూసేకరణ పనులు త్వరితగతిన పూర్తి చేసి భూములను అప్పగించాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి పనికి గడువు విధించాలని, పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 9న చలో వరంగల్‌ను విజయవంతం చేయాలి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 31 :** సెప్టెంబర్ 9న వరంగల్‌లో నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్-ఎంఎస్పీ జాతీయ మహాసభను విజయవంతం చేయాలని జిల్లా నాయకులు ఖానాపురం లక్ష్మణ్ మాదిగ పిలుపునిచ్చారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో నూతన మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం అందరూ ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. సామాజిక, ఆర్థిక అసమానతలపై భవిష్యత్ ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. వరంగల్ సభకు హాజరయ్యే ప్రతి మాదిగ బిడ్డ నల్ల ప్యాంట్, తెల్ల షర్ట్ ధరించాలని సూచించారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు మునిగే ఎల్లం మాదిగ, ఎంఎస్పీ అధ్యక్షులు అందె సామ్యూల్ మాదిగ, నాయకులు బక్కి నరసయ్య, మరాఠీ మైసయ్య, గొట్టిముక్కల భాస్కర్, మునిగే నరసింహులు, తాటిపల్లి నరసయ్య, ప్రవీణ్, మునిగే దేవయ్య తదితరులు పాల్గొన్నారు.